నర్సంపేట: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ ● గ్రామాల్లో సన్నాహక సమావేశాలు

నర్సంపేట, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని రాజుపల్లిలో పార్టీ గ్రామ నాయకులతో కలిసి రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ మహాసభను విజయవంతం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పొన్నం రమేశ్, కార్యదర్శి గోపు వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, కోశాధికారి గుండు సారయ్య, నూనె కుమారస్వామి, రఘుపతి, యూత్ అధ్యక్షుడు సాదబోయిన ప్రసాద్, రాజు, రఫీ, కోటి, అనిల్, రమేశ్, నరేశ్, వీరస్వామి, నర్సయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహాసభను సక్సెస్ చేయాలి

ఖానాపురం/గీసుగొండ/కాశీబుగ్గ: ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మనుబోతులగడ్డ, బండమీదిమామడితండా, ధర్మారావుపేట, బాలుతండాలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని కోరారు. గ్రామగ్రామానా మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు మస్తాన్, బాలు, కోరె సుధాకర్, వల్లెపు శ్రీను, సోమయ్య, కరుణాకర్, సమ్మయ్య, కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే, ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని మాజీ గీసుగొండ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి కోరారు. సోమవారం కోనాయిమాకులలోని పీడీఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న సన్నాహక సమావేశాకి గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. 27న జరిగే మహాసభకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు తరలిరావాలని బీఆర్ఎస్ ఎనుమాముల అధ్యక్షుడు సౌరం కల్యాణ్ కోరారు.

కేంద్రం విధానాలను వ్యతిరేకిస్తూ 21న నిరసనలు

సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివరావు

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 13: కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖనిజ తవ్వకాల కోసం కేంద్ర ప్రభుత్వం అడవులను సైతం వదలకుండా కార్పొరేట్ వ్యవస్థకు అంటగట్టే పనిలో ఉందని ఆరోపించారు. అందుకోసమే ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించి మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను హత్య చేస్తున్నదని విమర్శించారు. నిత్యావసరాల ధరల తగ్గింపు కేంద్రం విఫలమైందని విమర్శించారు.

గుడిసె వాసులకు ప్రభుత్వం పట్టాలు అందించాలి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నాయకుడు అక్కపల్లి రమేశ్

నర్సంపేట, ఏప్రిల్ 13: పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారికి ప్రభుత్వం పట్టాలు అందించి ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు అక్కపల్లి రమేశ్ కోరారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్, డీబీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆదివారం ఆయన సందర్శించారు. దీక్షల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీబీడీపీఎస్ ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్, కాలనీ వాసులు విజయ, రమ, జ్యోతి, వసంత, మల్లికాంబ, రఘు, రమేశ్, సురేశ్, రమేశ్, దేవేందర్, రవి, తిరుపతి, సూరీ, సంపత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Jangaon DTCP Open Plots Reasonable Price, Clear Title, Prime Location by: SSVPD'S. 7382126789.
NT-329249

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వడ్లలో పడిన వడగళ్లు

రాయపర్తిలో వడగళ్ల వాన

ఆందోళనలో అన్నదాతలు

రాయపర్తి, ఏప్రిల్ 13: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం బలమైన ఈదురుగాలులతో అకాల వర్షం కురిసింది. మండలంలోని కేశవాపురం, ఆరెగూడెం, ఎర్రకుంటతండా, జింకురాంతండా, కొలన్‌పల్లి, బురహాన్‌పల్లి, కాట్రపల్లి, పోతిరెడ్డిపల్లిలో వడగళ్ల వాన పడింది. దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతాలో వరి పంటలు, మామిడి తోటలు, మక్కజొన్న పంటలు ప్రస్తుతం కోత దశలో ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాశులు తడిసినట్లు రైతులు తెలిపారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి: కలెక్టర్

ఖిలావరంగల్, ఏప్రిల్ 13: బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు నగరంలోని కాశీబుగ్గ జంక్షన్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాకతీయ మెడికల్ కళాశాల ఎన్ఆర్ఐ ఆడిటోరియంలో ఉత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు.

మార్కెట్‌కు రెండు రోజులు సెలవు

నర్సంపేట, ఏప్రిల్ 13: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, మంగళవారం వారాంతపు సెలవు ఉన్నట్లు తెలిపారు. బుధవారం కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు.

ప్రగతికి పట్టం

- అవార్డుతో మెరిసిన మరియపురం
- కేంద్ర పంచాయతీ పురోగతి సూచికలో 80.71 మార్కులతో ఫ్రంట్ రన్నర్
- 9 అంశాలు కొలమానంగా ఎంపిక
- 2022-23 సంవత్సరంలో గుర్తింపు
- బీఆర్ఎస్ కృషి ఫలితంగానే అవార్డులు
- తోడైన మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి కృషి, పట్టుదల

మరియపురం గ్రామ పంచాయతీ కార్యాలయం

గ్రామ పంచాయతీకి వచ్చిన రాష్ట్ర, జాతీయస్థాయి అవార్డులు, ప్రశంసాపత్రాలు

గీసుగొండ, ఏప్రిల్ 13: ప్రభుత్వ సహకారంతో చేయిచేయి కలిపి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. పచ్చదనం, పరిశుభ్రతలో ఔరా అనిపించారు. ఫలితంగా దేశంలోనే మరియపురం ఫ్రంట్ రన్నర్‌గా నిలిచింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి దేశంలోని గ్రామ పంచాయతీలు సాధించిన పురోగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ తొమ్మిది అంశాలతో కూడిన ప్రగతి సూచికను ఇటీవల విడుదల చేసింది. ఇందులో గుజరాత్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. తెలంగాణ రెండో స్థానం కైవసం చేసుకుంది. రాష్ట్రంలోని 270 పంచాయతీలు ఏ గ్రేడ్‌లో ఫ్రంట్ రన్నర్ దక్కించుకున్నాయి. ఇందులో మండలంలోని మరియపురం గ్రామం 80.71 మార్కులతో ఫ్రంట్ రన్నర్‌గా నిలిచింది. కేంద్రం పేదరిక నిర్మూలన, పంచాయతీలో జీవనోపాదుల పెంపు, ఆరోగ్యం, చిన్నారులకు అనుకూలమైన సౌకర్యాలు, తాగునీరు, పచ్చదనం, పారిశుధ్యం, మౌలిక వసతులు, స్వావలంబన, సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళలకు అనుకూలమైన విధానాలు అనే తొమ్మిది అంశాల కొలమానం ఆధారంగా పంచాయతీలను కేంద్రం ఎంపిక చేసింది.

మరియపురంలో రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన టర్మెరియా మొక్కలు

9 అంశాల్లో మరియపురం సక్సెస్

కేంద్రం ప్రకటించిన తొమ్మిది అంశాల్లో మరియపురం గ్రామం పూర్తిగా సక్సెస్ అయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించింది. ఈ నిధులతో సర్పంచ్ అల్లం బాలిరెడ్డి నేతృత్వంలో మరియపురాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. నాటి బీఆర్ఎస్ సర్కార్ గ్రామాల అభివృద్ధికి చేసిన కృషితోనే కేంద్రం ఆదర్శ పంచాయతీలను ప్రకటించిన ప్రతిసారి తెలంగాణలోని జీపీలు వందల సంఖ్యలో అవార్డులు సొంతం చేసుకుంటున్నాయి. మరియపురంలో పచ్చదనం, పరిశుభ్రత వందశాతం అమలైంది. పేదరిక నిరిర్మూలన, జీవనోపాధి పెంపు, గ్రామస్తుల ఆరోగ్యం విషయంలో నాటి సర్పంచ్ బాలిరెడ్డి ఎంతగానో కృషి చేసి విజయం సాధించారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డ పేరుపై సుకన్య బీమా యోజన పథకంలో రూ. 10 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి బాండ్లను తల్లిదండ్రులను అందించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచితంగా శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, గ్రామంలోని ప్రతి కాలనీకి సీసీ రోడ్డు, రహదారులకు ఇరువైపులా మొక్కలు, ఇంటింటికీ మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు తాను సొంతంగా ఖర్చు చేశారు. మహిళల అభ్యన్నతి కోసం డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు బాలిరెడ్డి సొంతంగా కోటి రూపాయలు అందించి చేయూతనిచ్చారు. 2022, 2024 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ప్రకటించి ఆదర్శ పంచాయతీల అవార్డులను మరియపురం సొంతం చేసుకుంది. అల్లం నిర్మలాదేవి ట్రస్టు పేరిట వృద్ధులు, మహిళలకు యోగా, ఆరోగ్య సంరక్షణ కిట్లు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే గ్రామం జాతీయస్థాయిలోపాటు రాష్ట్రస్థాయిలో 15 పైగా ఉత్తమ అవార్డులు, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన అవార్డులు సైతం అందుకుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంత్రి కేటీఆర్ మరియపురం సాధించిన ప్రగతిని అసెంబ్లీలో ప్రస్తావించారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో పల్లెప్రగతి, పట్టణ ప్రగతితో సాధించిన విజయాలను అనేకసార్లు ప్రస్తావించడంతోపాటు అవార్డులు అందజేశారు. మరియపురం గ్రామానికి జాతీయస్థాయిలో అవార్డులు వచ్చేందుకు కృషి చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డిని గ్రామస్తులు, అధికారులు అభినందిస్తున్నారు.

'అధికారులపై చర్యలు చేపట్టాలి'

నెక్కొండ, ఏప్రిల్ 13: మండలంలోని తోపనపల్లిలో ఆదివారం పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో అధికారులు ప్రొటోకాల్‌ను ఉల్లంఘించారని బీఆర్ఎస్ తోపనపల్లి గ్రామ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ వేడుకలా మార్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామంలో పల్లె దవాఖానను మంజూరు చేయించారని గుర్తుచేశారు. పనులు పూర్తయిన తర్వాత కాంగ్రెస్ నాయకులు అధికారిక కార్యక్రమాన్ని తమ సొంత కార్యక్రమంగా మార్చి ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో టీపీసీసీ సభ్యుడి ఫొటో, కాంగ్రెస్ మండలాధ్యక్షుడి ఫొటో ముద్రించారని ధ్వజమెత్తారు. విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్టీ తోపనపల్లి గ్రామ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు మునిగె ప్రకాశం, కార్యదర్శి చింతల పుల్లయ్య డిమాండ్ చేశారు.

పథకం ప్రకారమే కొమ్మాలు హత్య

కొమ్మాలు(ఫైల్)

నల్లబెల్లి, ఏప్రిల్ 13: పథకం ప్రకారమే కొమ్మాలును హత్య చేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. మండలంలో శనివారం రాత్రి బానోత్ కొమ్మాలు(38) దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. స్థానికుల కథనం ప్రకారం.. మూడుచెక్కలపల్లెకి కొమ్మాలు(38) అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేత సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం ఆమె భర్తకు తెలియడంతో గ్రామంలో పంచాయతీ నిర్వహించి కొమ్మాలుకు జరిమానా విధించారు. అయినా ఇద్దరి మధ్య మార్పు రాకపోవడంతో పథకం ప్రకారం కొమ్మాలును మహిళ భర్త హత్య చేశాడని భావిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై గోవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టిప్పర్లతో నిండిన రహదారి

స్కూటీని ఢీకొన్న టిప్పర్

- వాహనదారుడికి గాయాలు
- పూడిక మట్టి తరలింపులో నిర్లక్ష్యంపై ఆగ్రహం

వరంగల్, ఏప్రిల్ 13 : టిప్పర్లతో నగర ప్రజలు తిప్పలు పడుతున్నారు. భద్రకాళీ చెరువు పూడిక తీసిన మట్టి తరలిస్తున్న టిప్పర్లతో రోజుకో ప్రమాదం జరుగుతున్నది. ఆదివారం సాయంత్రం టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీ నుజ్జునుజ్జయింది. వాహనదారుడు సతీశ్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. కాగా, భారీ వాహనాల రాకపోకలతో రహదారి మట్టి పెళ్లలతో నిండిపోయింది. భద్రకాళీ చెరువు వెనుక వైపు నుంచి హంటర్‌రోడ్డు మీదుగా టిప్పర్ల ద్వారా పూడిక మట్టిని తీసుకెళ్తున్నారు. చిన్న రోడ్డుపై నిత్యం వందల టిప్పర్లు తిరుగుతుండడంతో ఆ దారిలో వెళ్లే ఆటోలు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సమయపాలన లేకుండా మట్టి తరలిస్తుండడంతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు అంటున్నారు. రాత్రింబవళ్లు పోలీస్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

'యాదవులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి'

రాయపర్తి, ఏప్రిల్ 13: గత ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి యాదవులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు దోమల నవీన్‌యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్రంలోని యాదవులను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. హామీలు నెరవేర్చకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహానికి శుద్ధి

కాశీబుగ్గ, ఏప్రిల్ 13: అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని కాశీబుగ్గ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలెపాక మార్టిన్ లూథర్, మాదాసు రాజు ఆధ్వర్యంలో ఆదివారం శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు చింత సాంబమూర్తి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుసుమ సతీశ్, డాక్టర్ వెంకటరమణ, సతీష్‌షా, పరమేశ్వర్, హరిశంకర్, ఘనారెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర సమస్యలు

నేడు ముగియనున్న 'రాజీవ్ యువ వికాసం' గడువు

కంప్యూటర్‌లో ఎర్రర్ చూపిస్తున్న దృశ్యం

సంగెం, ఏప్రిల్ 13: రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయి. సర్వర్ లోపాలు, సాంకేతిక సమస్యలతో దరఖాస్తు ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీంతో ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు కాస్తున్నారు. దరఖాస్తు చేసే సమయంలో కొన్ని సార్లు చివరి దశకు వెళ్లిన తర్వాత సర్వర్ మొరాయించడం, దరఖాస్తు సమర్పించిన తర్వాత అప్లికేషన్ ఫారం డౌన్లోడ్ కాకపోవడం, తిరిగి దరఖాస్తు చేస్తే ఇంతకు ముందే దరఖాస్తు చేసినట్టు వస్తుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేటితో గడువు ముగియనుండడంతో యువకులు ఇబ్బంది పడుతున్నారు.

'తానా' జిల్లా నూతన జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం

నూతన కమిటీ ప్రతినిధులను అభినందిస్తున్న వైద్యులు

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 13: తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్(తానా) జిల్లా విభాగం నూతన కమిటీ ప్రతినిధులు ప్రమాణస్వీకారం చేశారు. వరంగల్ ఐఎంఏ హాల్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన తానా నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ ముక్క దిలీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎల్.నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా డాక్టర్ వి.నరేశ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సి.రాకేశ్‌రెడ్డి(అర్బన్), డాక్టర్ వీఎం.జయుడు(రూరల్), డాక్టర్ పి.స్వర్ణలత (మహిళ), సహాయ కార్యదర్శులుగా డాక్టర్ జి.కృష్ణమూర్తి(అర్బన్), డాక్టర్ రాజేశ్వర్‌ప్రసాద్(రూరల్), డాక్టర్ బి.వరలక్ష్మి(మహిళ) ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా దవాఖానలపై జరుగుతున్న దాడులను నివారించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. నకిలీ వైద్యుల నివారణకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ నాగార్జునరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పి.విజయచందర్‌రెడ్డి, తానా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, మాజీ కార్యదర్శి డాక్టర్ సి.రాకేశ్‌రెడ్డి, డాక్టర్ బందెల మోహన్‌రావు, ఐఎంఏ కార్యదరి డాక్టర్ అజిత్ అహ్మద్, కోశాధికారి డాక్టర్ శిరీశ్‌కుమార్, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

'లంబాడా జాతి ఐక్యతను ఓర్వలేని కాంగ్రెస్'

సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

నర్సంపేట, ఏప్రిల్ 13: లంబాడాల జాతి ఐక్యతను కాంగ్రెస్ ఓర్వడం లేదని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ ధ్వజమెత్తారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఆదివారం ఆయన లంబాడాల ఆత్మీయ సమ్మేళనానికి పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని అధికార కాంగ్రెస్ భగ్నం చేసింది. రామస్వామిని పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్టు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు. నర్సంపేట నియోజకవర్గంలో 40 వేలపైగా ఉన్న లంబాడాల ఐక్యతను దెబ్బతీసేందుకే అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. జాతి ఐక్యతతో చైతన్యం పొందితే సీటుకే మోసం వస్తుందనే కుట్రలో భాగమే పోలీసుల ముందస్తు అరెస్ట్ అని ఆరోపించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బాలునాయక్, మాజీ ఎంపీటీసీ పూలునాయక్, మాజీ సర్పంచ్‌లు బోడ సమ్మూనాయక్, బదావత్ హాట్యానాయక్, బోడ మురళీనాయక్, జాటోత్ రమేశ్‌నాయక్ ఉన్నారు.

దేశవ్యాప్తంగా బీసీ కుల జనగణన చేపట్టాలి

బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడు వెంకట్రాములు డిమాండ్

నినాదాలు చేస్తున్న నాయకులు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 13: మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు దేశవ్యాప్తంగా బీసీ కుల జనగణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. పోచమ్మమైదాన్‌లో వలబోజు వెంకన్న అధ్యక్షతన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. ముందుగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1918 ఆగస్టు 25న ఉత్తర బీహార్‌లో యాదవ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బిందేశ్వరి ప్రసాద్ మండల్ ఉన్నతంగా చదివి, బీహార్ రాష్ట్రానికి తొలి బీసీ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. అలాగే, కేంద్ర మంత్రివర్గంలో కూడా పనిచేయడమే కాకుండా బీసీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నేడు పదిశాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి అగ్రవర్ణాలకు మాత్రమే ప్రతినిధిగా మోదీ ప్రభుత్వం పని చేస్తున్నదని ధ్వజమెత్తారు. మరో పక్క బీసీనని చెప్పుకుంటున్న మోదీ బీసీల కుల జనగణన చేయకపోవడం వెనక బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీసీ మండల్ కమిషనర్ సిఫార్సుల ప్రకారం ఆనాటికే దేశంలో బీసీలు 52 శాతం ఉన్నారని, నేడు కుల జనగణన చేపడితే 60 శాతం వరకు ఉంటారని వివరించారు. ఇక నుంచి బీసీలకు అర్థమయ్యేలా మండల, గ్రామ కేంద్రాల్లో కూడా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో చింతకింది కుమారస్వామి, చీకటి ప్రకాశ్, నల్లతీగల కుమార్, రజిని, చంద్రశేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

నెక్కొండ, ఏప్రిల్ 13: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తోపనపల్లిలో ఆదివారం ఆయన హెల్త్ సబ్‌సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట ఏజీపీ బండి శివకుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

గీసుగొండ, ఏప్రిల్ 13: మండలకేంద్రంలో తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం అతడి కుమారుడు వికాస్ ఆధ్వ